అధ్వానంగా గ్రామీణ రహదారులు

- మరమ్మతులకు నోచుకోని రోడ్లు
- వర్షాకాలం వస్తే రద్దవుతున్న ఆర్టీసీ బస్సులు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

గుర్రంపోడు : మండలంలో ప్రధాన రహదారులతోపాటు గ్రామాల మధ్య లింక్ రోడ్లు కనీస మరమ్మత్తులు లేక అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. పలు గ్రామాలను కలుపుతూ బస్సులు నడిచే మార్గాల్లోనూ రోడ్లు గుంతమయంగా మారి వర్షాకాలంలో తరుచూ ఆర్టీసీ బస్సులు రద్దయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొప్పోలు నుంచి నడికూడ వరకు గల ఎనిమిది కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా మారి రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. బీటీ పూర్తిగా లేచిపోయి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో హాలియాకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గుర్రంపోడు – చండూరుల మధ్య గల 12కిలోమీటర్ల రహదారి పూర్తిగా దెబ్బతింది. ఈ దారిలో కల ్వర్టులు కుంగిపోయి రంధ్రాలు ఏర్పడ్డాయి. నలగొండ– దేవరకొండ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వెలమగూడెం వరకు రోడ్డు మరమ్మత్తు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కంకర వేసి కంట్రాక్టరు నెలల తరబడి బీటీ చేయడం లేదు. నల్లగొండ – దేవరకొండ ప్రధాన రహదారిపై ఎట్టకేలకు ప్యాచ్‌వర్క్‌తో మరమ్మత్తులు పూర్తి చేసినా అక్కడక్కడ వదిలేయడంతో ఎడుగుదిగుడుగా ఉంది. ఈ రోడ్డు పూర్తిగా ఒక వరుస బీటీ చేస్తే సౌకర్యవంతంగా ఉంటుంది.


గుంతలమయంగా ఉన్న గుర్రంపోడు - చండూరు రహదారి

లింక్ రోడ్లకు మోక్ష మెప్పుడో?

తేనపల్లి నుంచి ఉట్లపల్లి రోడ్డు ద్విచక్రవాహనాలు వెళ్లలేనంతగా దెబ్బతిని చుట్టూ తిరిగి ఐదు కిలోమీటర్ల అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి తేనపల్లి వరకు రోడ్డు బాగా దెబ్బతింది. పోచంపల్లి నుంచి కస్తాల మధ్య రోడ్డు ఇరకుగా మారి ద్విచక్రవాహనాలు మాత్రమే వెళ్లే వీలుంది. ఈ రోడ్డు నిర్మాణం జరిగే చండూరు మండలానికి దగ్గర దారి అవుతుంది. పోచంపల్లి వట్టికోడుల మధ్య రోడ్డు పూర్తిగా శిథిలమైంది. గతంలో ఏటా వేసవిలో రోడ్ల గుంతల్లో మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేవారు. ఐదేళ్లుగా వేసవి మరమ్మతులు చేపట్టడం లేదు.


కంకర తేలిన కొప్పోలు-నడికూడ రోడ్డు

మరమ్మతులు చేపట్టాలి



అధ్వాన రోడ్లపై ప్రయాణంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రైతులకు సరకు రవాణాకు కష్టమవుతుంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణంలో ఒళ్లు గుల్లవుతుంది. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తక్షణమే కనీస మరమ్మతులు చేపట్టాలి. – జాల మల్లేషం తేనపల్లి

పలు గ్రామాల మధ్య కాజ్‌వేలను కల్వర్టులుగా మార్చాలని కోరుతున్నారు. కాల్వపల్లి గుండ్లకుంటల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఉట్లపల్లి నుంచి గుమ్మడవల్లి వరకు గల 20 కిలోమీటర్ల దూరం గుంతలమయంగా మారింది.

సీఎం చేతుల మీదుగా భూ పట్టాల పంపిణీ

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కొంపల్లిలో ఇళ్ల స్థలాల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మండలంలో చేపట్టిన భూ సర్వే చివరి దశకు చేరుకుందని, పది, పదిహేను రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అర్హులైన రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నిర్వహించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ అనిల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, పెంకీసు పాపిరెడ్డి, ఈర్ల రామకృష్ణ, పగడాల నాగరాజు, నారాయణరెడ్డి, చంద్రకళ, ముని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

మండల కేంద్రానికి ఇటీవల నూతనంగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి మండల కేంద్రంలోని రంగుండ్ల రోడ్డులో ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పరిశీలించారు. అతి తొందరలోనే పనులు ప్రారంభించి సకాలంలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న ప్రభుత్వ వైద్యం వీలైనంత తొందరలోనే అందిస్తామని పేర్కొన్నారు.

ప్రజాపాలనలో సంక్షేమానికి ప్రాధాన్యం

నిడమనూరు : కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో అభివృద్ధి పథకాలతోపాటు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం కల్పిస్తామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా నెలా చెక్కులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్రాహుల్, పసుపులేటి సైదయ్య నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, వెంకట్ రెడ్డి, రవి, రేఖా వెంకన్న, మోసాల శ్రీను, పంతులు తుకారం, సందీప్, పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే నోటీసులు

దేవరకొండ : రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసినట్లు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి కుట్రపూరితంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుటిల రాజకీయాలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు వరుస నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉన్నట్లు తేటతెల్లమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీని చూస్తుంటే సర్కార్‌లో రోజురోజుకు భయం పెరిగి పోతుందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఇప్పటికైన కుటిల రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు.

మాజీ ప్రధాని నెహ్రూకు నివాళి


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హాలియా : భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతిని మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, గౌని రాజారమేష్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సైదులు, సుధాకర్, శివరామయ్య, ఆనంద్, టింకు, మహేష్, చందునాయక్ తదితరులున్నారు.

యూట్యూబ్ చానల్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : 'యూ' న్యూస్ యూట్యూబ్ చానల్‌లో మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వాఖ్యాలు చేసిన చిలుక ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలని, ఆచానల్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజుకు జమైతే ఉలేమా నియోజకవర్గ బాధ్యుల వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ చాంద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో నియోజకవర్గ బాధ్యులు మౌలానా, వలియుల్లా, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ, ఉమర్ అఖిల్, ముఫ్తీ సలీం, ముఫ్తీ నజ్ముద్దీన్, మౌలానా అబ్దుల్ మన్నాన్, మౌలానా అతా ఉర్రహమన్, ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, బిఎంపీ పట్టణ అధ్యక్షులు మోహసిన్, మర్కజ్ పాష, మస్తాన్, ఆమీర్, షరీఫ్ ఉన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

హాలియా : అనుముల మండలంలోని నాయుడుపాలెంలో పబ్బతి ఆంజనేయస్వామి 15వ వార్షికోత్సవ వేడుకలు ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. మంగళవారం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దాతల సహకారంతో ఈనెల 26 నుంచి ప్రారంభమైన మహాన్నదాన కార్యక్రమం 30వ తేదీ వరకు సాగుతుంది. మొదటి రోజు అన్నదాన కార్యక్రమం దాత మేగావత్ మంగ్యానాయక్, రెండోరోజు కేతావత్ నారాయణ, మూడో రోజు రమావతడ్ నందు(బొంబాయి), 4వ రోజు డాఆక్టర్ ఆర్‌టీఎస్ నాయక్, డాక్టర్ పద్మావతి, ఐదో రోజు పోరిక కాళిదాసు–ప్రేమలత ప్రవాస భారతీయులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కంపచెట్ల తొలగింపునకు చర్యలు

పెద్దఅడిశర్లపల్లి : పుట్టంగండి లింక్ కెనాల్ నుంచి పెండ్లిపాకలకు నీటిని అందించే డి7 కాలువను కంపచెట్లు కమ్మేశాయి. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి కంపచెట్లు అడ్డుపడుతున్నాయి. దీంతో 'నీటి ప్రవాహానికి అడ్డుగా కంపచెట్లు' అనే శీర్షికతో మంగళవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి బుధవారం ఏఎమ్మార్పీ డీఈ నాగయ్య స్పందించి ఆ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామి పనుల కింద కంపచెట్ల తొలగింపుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఆయిల్ పామ్‌సాగుపై అవగాహన

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలోని చిలకమర్రిలో బుధవారం ఉద్యానవన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీహెచ్ఎస్ఓ అనంతరెడ్డి, పతంజలి కంపెనీ డీజీఎం యాదగిరిలు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉద్యానవన అధికారులు శ్వేత,మురళి, ఫీల్డ్ ఆఫీసర్ ప్రకాశ్, రైతులు తదితరులున్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై..

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ప్రత్యామన్నయ పంటలపై మండల వ్యవసాయ అధికారి గుర్రం సరిత రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వరి పంటకు బదులుగా పప్పు ధాన్యాలు, వేరుశనగా తదితర పంటలను సాగు చేయాలన్నారు. అదే విధంగా సేంద్రియ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.

ప్రభుత్వ బడులు నిలబడాలి

మిర్యాలగూడ అర్బన్ : ప్రభుత్వ బడులు నిలబడాలి.. చదువుల్లో అంతరాలు పోవాలి.. ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ స్కూళ్లు ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవారం మిర్యాలగూడకు చేరుకుంది. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్సీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, చిన్నవెంకన్న, వేదశ్రీ, టాప్రా నాయకులు పి.రమణారెడ్డి, సత్యనారయణరావు, మాదవరెడ్డి, రామయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, నాయకులు పాల్గొన్నారు.


డిండి : ప్రచార జాతాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

డిండి : ప్రైవేట్ పాఠశాలల్లో ఖర్చు చేసి చదువుతున్న విద్యార్థులు, ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్య అంతరాయం పోవాలంటే ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేయాలని పౌర స్పందన రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార జాతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండలాధ్యక్షుడు రామారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, యాదయ్య, తిర్పతయ్య, పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో సంక్షోభంలో కూరకుపోయి కొట్టిమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ విద్యలో మార్పురావాలని కోరుతూ తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవారం కొండమల్లేపల్లికి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర నాయకులు ధనమూర్తి, మంగ, నల్ల నరసింహ, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గంటా వెంకటయ్య, చాట్ల వెంకట్య, ఆయా మండలాల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

హాలియా : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులను నిలబెట్టుకుందాం అనే ప్రచార జాత కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు మంగ, నాగమణి, ధనుమూర్తి, విరాజు, కృష్ణమూర్తి, సైదులు, రవీందర్, సయ్యద్‌మియా, కృష్ణ, సైదులు, బాణాల వెంకటేశ్వర్‌రావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రశాంత్ కుమార్, షాబుద్దీన్, సునిత, పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- విత్తన, ఎరువుల దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ బృందాల తనిఖీ

మిర్యాలగూడ : విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ సైదానాయక్ హెచ్చరించారు. మంగళవారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని విత్తనాలు, ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆయన వన్‌టౌన్, టూటౌన్ సీఐలు మోతీరామ్, రాంనర్సయ్య, రూరల్ సీఐ లక్ష్మయ్యలతో కలిసి తనిఖీ చేశారు. రికార్డులను, బిల్‌బుక్కులు, ఇన్వాయిస్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ సైదానాయక్ మాట్లాడారు. . డీలర్లు ఎమ్మార్పీ ధరకు మించి విత్తనాలను విక్రయించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడతోపాటు వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట వ్యవసాయశాఖ, పోలీసు అధికారులు ఉన్నారు.

చింతపల్లి : గ్రామాల్లో ఫర్టిలైజర్ యజమాన్యం రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పమని నాంపల్లి సీఐ రాజు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడు జిల్లాల కూడలి అయిన మాల వెంకటేశ్వర నగర్‌లో చింతపల్లి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాలైన నాంపల్లి, మర్రిగూడ, యాచారం, మాడుగుల మండలాలకు చెందిన రైతులు పత్తి విత్తనాలను విక్రయిస్తూ ఉంటారన్నారు. ఆయన వెంట ఎస్ఐ రామ్మూర్తి, వ్యవసాయ అధికారి శ్రావణకుమారి పాల్గొన్నారు.


మిర్యాలగూడ : విత్తన షాపులో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏఓ, సీఐలు

బోర్డుపై స్టాక్ వివరాలు నమోదు చేయాలి

పెద్దవూర : ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాల్లో విధిగా స్టాక్ వివరాలు, రేట్లను బోర్డుపై ప్రదర్శించాలని మండల వ్యవసాయ అధికారి పి.సందీప్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండలంలోని ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఆంజనేయులు, స్వాతి, డీలర్లు నిమ్మల సాయిరెడ్డి, కర్నాటి లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, సైదులు, నర్సిరెడ్డి, రామాంజి, సతీష్, పాల్గొన్నారు.

గుర్రంపోడు : నకిలీ, లూజ్ పత్తి విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేసి విత్తన చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పసుపులేటి మధు, వ్యవసాయాధికారి కె. మాధవరెడ్డిలు హెచ్చరించారు. మంగళవారం పోలీసు, వ్యవసాయశాఖల బృందాలు మం డలంలో పలు ఎరువుల, విత్తన విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. విక్రయ కేంద్రం వద్ద వ్యవసాయాధికారి ఫోన్ నంబర్‌తో ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలన్నారు. స్టాక్ వివరాలు నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని సూచించారు.


గుర్రంపోడులో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ మాధవరెడ్డి, ఎస్ఐ మధు

పెద్దఅడిశర్లపల్లి : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని ఎస్ఐ నర్సింహులు, ఏఓ పాండులు హెచ్చరించారు. బుధవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాదారులు తప్పనిసరిగా స్టాక్‌బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ఎరువులు, మందుల దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి గుర్రం సరితతో కలిసి ఎస్ఐ శేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయో ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మొద్దన్నారు. తప్పని సరిగా రశీదు పొందాలన్నారు. వారి వెంట ఏఈఓలు లావణ్య, నరేష్ ఉన్నారు.

సాగర్‌లో 'టీబీ ముక్త్ భారత్' ప్రారంభం


నాగార్జునసాగర్ : టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ పరిధిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కమలమ్మ మాట్లాడుతూ వందరోజుల పాటు పైలాన్‌కాలనీ, హిల్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో టీబీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్, కిడ్నీ డయాలసిస్, క్యాన్సర్, కాలేయ సంబంధిత హైరిస్క్ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి టీబీ పేషెంట్లకు ఈ పరీక్షలు నిర్వహించి నమూనాలను టెస్టింగ్ కేంద్రాలకు పంపిస్తామని తెలిపారు. రిపోర్టులు వచ్చిన తర్వాత అవసరమైన వారికి చికిత్సలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బంది గంగాభాయ్, లింగయ్య, ఆరోగ్య సలహాదారు మంచానాయక్, ల్యాబ్ టెక్నీషియన్ అంజయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

త్రిపురారం : టీబీ వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ మలోతు సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వంద రోజుల టీబీ నిర్మూలన కార్యక్రమంపై వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుట్ట గోపాల్ రెడ్డి, కమలమ్మ,టీబీ సూర్ వైజర్ నాగిరెడ్డి,సబ్ యునిట్ ఆఫీసర్ వాసుదేవా రెడ్డి,సిబ్బంది నూర్జాన్, యాదమ్మ, గౌతమి, హైమావతి, పాల్గొన్నారు.

టీజేఎఫ్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి : టీజేఎఫ్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం కొండమల్లేపల్లిలో పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేవరకొండ డివిజన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని ఆంజనేయులుయాదవ్, వీరస్వామి, గాలెంక గురుపాదం, మట్టయ్య, నరహరి, వెంకట్‌రెడ్డి, జానయ్య, పాషా, సముద్రాల వేణు, వాంకుణావత్ సుభాష్, ముశిని అంజన్, నరేష్, నారాయణ, గిరి, బిజిలి లింగం, నల్లగాసు నవీన్ యాదవ్, దర్శనం విష్ణు, ముత్యాలు, రమేష్‌చారి, భాను, సాయి, పొలగోని సైదులు, నంద్యాల వెంకటేశ్వర్లు, రాందాస్, అలీ, అంజి, రాంబాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం : మండలంలోని నీలాయిగూడెం సబ్ స్టేషన్‌లో మరమత్తుల కారణంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని త్రిపురారం విద్యుత్ ఏఈ బాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీలాయిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో అంజనపల్లి, ఘంటారావు క్యాంపు గ్రామాల్లో వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువులు విక్రయించాలి

చింతపల్లి : ఫర్టిలైజర్ దుకాణదారుస్నీ ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని దేవరకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని ఫర్టిలైజర్ డీలర్స్‌కు కోరమండల్ ఇండియా లిమిటెడ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొత్త ఎల్1 ఈ పాస్ మిషన్లను మదనాపూర్ రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీలక్ష్మి మాట్లాడుతూ డీలర్లు ఎప్పటికప్పుడు ఎరువుల విక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలను యాప్‌లో నమోదు చేయడంతో పాటు ఈ పాస్ యంత్రాలు తప్పనిసరిగా వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతీ డీలర్ తమ దుకాణాల్లో చూపే నిల్వలు ఈ పాస్‌లో చూపించే నిల్వలతో సమానంగా ఉండాలన్నారు. ఎంత ఎరువులు ఎవరి పేరు మీద అమ్మారు అనేది ఇక్కడి నుంచి ఢిల్లీ వరకు కూడా తెలిసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని శ్రావణకుమారి, సతీష్, చింతపల్లి మండల కోరమండల్ ఇన్‌చార్జ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో తిరంగా ర్యాలీ


మిర్యాలగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతిగా భారత సైన్యం పాకిస్తాన్‌పై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అద్దంకి –నార్కట్‌పల్లి బైపాస్ ఫ్లెక్షివర్ బ్రిడ్జి నుంచి జాతీయ జెండాలతో రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, రష్యాన్ డాక్టర్ త్రిమూరే, బీజేపీ నేతలు సాధినేని శ్రీనివాస్‌రావు, పురుషోత్తం రెడ్డి, సజ్జల నాగిరెడ్డి, సైదులు, సరిత, రమేష్, అభి, సత్యప్రసాద్, గిరి, వెంకటరమణ, వెంకటరమణ, రాజీరెడ్డి, యాదగిరి, సోములు, అశోక్, చరణ్‌లతో పాటు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, రిటైర్డ్ ఆర్మీలతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సామగ్రి అందించాలని ధర్నా


ట్రాన్స్‌కో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : వ్యవసాయానికి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామగ్రి అందించలేదని, వెంటనే అందించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్ కో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ట్రాన్ కో డీఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత సీజన్‌లో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం డీడీలు కట్టి ఎదురుచూస్తున్నారని తిరిగి సీజన్ మొదలైనా వారికి ట్రాన్స్‌ఫార్మర్లు అందించలేదని ఆరోపించారు. డీడీలు కట్టి మంజూరైన, వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ ప్రారంభించ లేదని, ఇదేమిటని అధికారులను అడిగితే కాంట్రాక్టర్లను అడగాలి అంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లు, అధికారుల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి విద్యుత్ మెటీరియల్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, గోవిందరెడ్డి, గోవర్ధన, వెంకట్‌రెడ్డి, కందుకూరి రమేష్, సైదులు, చౌగాని వెంకన్న, సైదమ్మ, నాగేశ్వర్‌రావు నాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం


చింతపల్లి : మల్లారెడ్డిపల్లిలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

చింతపల్లి : మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో కొన్నేళ్ల నుంచి గ్రామం మధ్యలో నుంచి ఉన్న 11కేవీ విద్యుత్ లైన్లు తొలగించడంతో మంగళవారం గ్రామస్తులు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ పాలకులకు గ్రామంలో మధ్య నుంచి ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్ల కారణంగా గ్రామస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నపించిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే బాలునాయక్‌కు విన్నవించడంతో వెంటనే స్పందించి గ్రామ మధ్యలో ఉన్న ఆ విద్యుత్ వైర్లను తొలగించి గ్రామ చివరి నుంచి వేయించినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు పలాభిషేకం నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాటేపక సతీష్, కొండల్, పల్లపు శివ, నూనె లింగం, అశోక్, మహేందర్, లోకేష్, చక్రి, శ్రీరాములు, నరేష్, ప్రభాకర్, యాదగిరి, సైదులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సీపీఐ పట్టణ కార్యదర్శిగా ఆంజనేయులు

దేవరకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) దేవరకొండ పట్టణ కార్యదర్శిగా మండలానికి చెందిన వలమల్ల ఆంజనేయులును ఎన్నుకున్నారు. ఇటీవల దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ఆ పార్టీ 14వ మహాసభలో ఆంజనేయులుతో పాటు సహాయ కార్యదర్శులుగా జూలూరి జ్యోతిబసు, తోటపల్లి నగేష్‌తో పాటు మరికొందరిని పట్టణ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో సైబర్ నేరాలపై స్థానిక ఎస్ఐ శేఖర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరచిత కాల్స్ వస్తే ఎవరూ ఫోన్‌ఎత్తి ఆధార్, బ్యాంకు ఓటీపీలు, నంబర్లు చెప్పొద్దని సూచించారు. ప్రజలు ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై జాగ్రత్తంగా ఉండాలన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చింతపల్లి : గ్రామపంచాయతీలకు ప్రభుత్వం పాత బిల్లును చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో హైదరాబాద్' తరలివెళ్లకుండా మంగళవారం పోలీసులు నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్ మాట్లాడారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు ఆంజనేయులు, వెంకటయ్య, దాచేపల్లి మధు, మోసని పెద్దయ్య, ఎండీ ఖల్ తదితరులు ఉన్నారు.

బాధితురాలికి ఆర్థిక చేయూత

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామానికి వెన్నుపూస సమస్యతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వృద్ధురాలు కామిశెట్టి సాలమ్మకు గ్రామానికి చెందిన దేవసాని సూరజ్‌రెడ్డి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు. చిన్న వయసులోనే మానవత్వం చాటుకున్న సూరజ్‌రెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సత్యనారాయణ, చిరంజీవి, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మాడుగులపల్లి : మండలంలోని పూసలపాడు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ పిచ్చమ్మకు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.36వేలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సైదిరెడ్డి, రమేష్, యాదగిరి, వెంకన్న, కృష్ణ, మాలి సంతోష్‌రెడ్డి, పాల్గొన్నారు..

బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాహుల్‌గాంధీకి లేఖ

మిర్యాలగూడ టౌన్ : త్వరలో నిర్వహించనున్న పీసీసీ కార్యవర్గంలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖను రాశారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులున్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని పీకేమల్లేపల్లి గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూన్ 9న మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామశాఖ నూతన కార్యదర్శిగా అయితే పాక సైదులు, మిడిదొడ్డి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.